WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
మహా పత్రిక
ఖమ్మం
14-02-2025
భద్రాద్రి కొత్తగూడెం





# తుది దశ సర్వే ప్రారంభం

## ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి మండలం లో సర్వే



02

## ఎస్పి ఎదుట 19 మంది
# మావోయిస్టులు లొంగుబాటు



**మహా, భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గురువారం స్థానిక ఏ ఎస్ పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగిపోయిన మావోలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ, లొంగిపోయిన మావోయిస్టులు అందరు చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన వారిని, జనవరిలో వీళ్ళ బంధువులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామని, భద్రాద్రి కొత్తగూడెం పోలీసులను నమ్మి వీరంతా లొంగిపోయారని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టు కుటుంబాల సంక్షేమం పోలీస్ డిపార్ట్మెంట్ చూసుకుంటుందని అన్నారు. వీరికి ప్రభుత్వం నుండి త్వరలో ప్రోత్సాహం అందుతుందని అన్నారు.2024 డిసెంబర్ నెలలో లొంగిపోయిన ఇద్దరు ఏ వి సి ఏం సభ్యులకు ఒకొక్కరికి రు. 4 లక్షల చెక్కులను అందజేశారు. గురువారం లొంగిపోయిన మావోలలో ఒక డి వి సి ఏం సభ్యునితో పాటు ఇద్దరు ఏ వి సి ఏం సభ్యులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి పరితోష్ పంకజ్, 141,81 బెటాలియన్ అధికారులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- సేవ చేసే భావన ఉంటే జిల్లాలో ఉండండి
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వేటు తప్పదు
- చెత్త పేరుకు పోతుంటే కనిపించడం లేదా.?
- వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
- త్రాగునీటి సరఫరా సజావుగా సాగాలి
- 15 రోజుల్లో షాపింగ్ మాల్స్ కు రాంపులు ఏర్పాటు చేయించాలి
- అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీరియస్



జిల్లా అధికార తీరుపై కలెక్టర్ ముజామిల్ ఖాన్ సీరియస్ అయ్యారు. ప్రజలకు సేవ చేయాలని భావన ఉంటే జిల్లాలో పనిచేయాలని... అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

05



## తల తాకట్టు పెట్టైనా..

02

# ఇళ్లు కట్టిస్తాం

## ఇరవై లక్షల ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ముందుకు పోతాం

- పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా నిర్దేశం
- కులగణన పూర్తయ్యేంతవరకు స్థానిక ఎన్నికలు లేవు
- గ్రామీణాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబాటు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కొణిజర్ల – మహా:** తెలంగాణ రాష్ట్రంలో పేదల ఇంటి కలను సాకారం చేయడమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అవసరమైతే తల తాకట్టు పెట్టినా సంకల్పించిన లక్ష్యాన్ని చేరుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఇరవై లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందజేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. కొణిజర్ల మండలం కొండవనమాలలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఆశ్రయం అందజేయడమే ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇది సాధించడానికి ఎంత కృషి చేయాల్సి వచ్చినా వెనుకడుగు వేయమని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ పాలన నుంచి గట్టెక్కేందుకు ప్రస్తుత ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ హామీల అమలులో ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నామని, ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

Follow: @ANNTELUGU
14-02-2025 | శుక్రవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# తల తాకట్టు పెట్టినా ఇళ్లు కట్టిస్తాం



**కొణిజర్ల – మహా:** తెలంగాణ రాష్ట్రంలో పేదల ఇంటి కలను సాకారం చేయడమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అవసరమైతే తల తాకట్టు పెట్టినా సంకల్పించిన లక్ష్యాన్ని చేరుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఇరవై లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందజేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. కొణిజర్ల మండలం కొండవనమాలలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఆశ్రయం అందజేయడమే ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇది సాధించడానికి ఎంత కృషి చేయాల్సి వచ్చినా వెనుకడుగు వేయమని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ పాలన నుంచి గట్టెక్కేందుకు ప్రస్తుత ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ హామీల అమలులో ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నామని, ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**రైతులకు ఊరట – బోనస్, రైతు భరోసా వివరాలు**

రాబోయే మూడు, నాలుగు రోజుల్లో రైతులకు బోనస్ అందనుందన్నారు. ఇప్పటికే మూడు ఎకరాల వరకూ భూమి కలిగిన రైతులకు 'రైతు భరోసా' అందించామని, అంతకంటే ఎక్కువ భూమి కలిగిన రైతులకు కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయమని, రైతుల పట్ల ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకెళ్తుందన్నారు.

**గ్రామీణ అభివృద్ధికి నిధుల కేటాయింపు – ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక కృషి**

స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషితో గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని పొంగులేటి తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా వత్సవాయి రవి, గోసు మధువులను ప్రత్యేకంగా ప్రశంసించారు. పుట్టిన ఊరును మరచిపోకుండా అభివృద్ధి కోసం కృషి చేయడం గొప్ప విషయమని, వీరిద్దరిని రామలక్ష్మణులుగా అభివర్ణించారు.

**కులగణన పూర్తయ్యేంత వరకు స్థానిక ఎన్నికలు లేవు**

కుల గణనలో పాల్గొనని వారి కోసం మరోసారి కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. కుల గణన ప్రక్రియ పూర్తయిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా నూతన విధానాల అమలుకు ఇది అవసరమని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని, ఇంటి కలను నిజం చేసేందుకు ఇల్లు లేని ప్రతి పేదవానికి గృహం కట్టించడమే ప్రభుత్వం ముందుకు పెట్టుకున్న దీర్ఘకాలిక ప్రణాళిక అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.



# తుది దశ సర్వే ప్రారంభం

- అర్బన్, నేలకొండపల్లి మండలం లో సర్వే
- జిల్లాలో మిగిలిన కుటుంబాల 7,302
- నవంబరులో సహకరించని కుటుంబాల గుర్తింపు
- సర్వే పూర్తి చేసేందుకు ప్రత్యేక బృందాలు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇది కీలకం
- ప్రజలు తప్పనిసరిగా సహకరించాల్సిన అవసరం

**ఖమ్మం – మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో మరోసారి సర్వే ప్రారంభం కానుంది. గతేడాది నవంబరులో చేపట్టిన సర్వేలో జిల్లా వ్యాప్తంగా 98.58% వరకు వివరాలు నమోదు కాగా, కొన్నిచోట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణితో కొందరు కుటుంబాలు సర్వేలో భాగం కాలేదు. అందువల్ల ఈనెల 16 నుంచి మిగిలిన కుటుంబాలను గుర్తించి, తిరిగి వారి నివాసాలకు వెళ్లి అధికార యంత్రాంగం సర్వేను పూర్తి చేయనుంది.

**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 5.13 లక్షల కుటుంబాలకు సర్వే పూర్తి**

ఖమ్మం జిల్లాలో గతంలో చేపట్టిన సర్వేలో మొత్తం 5,13,272 కుటుంబాల్లో 5,05,970 కుటుంబాల వద్ద సర్వే పూర్తయింది. ఈ ప్రక్రియ ద్వారా లక్షలాది మంది ప్రజల వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదయ్యాయి. అయితే, ఇంకా 7,302 కుటుంబాలకు సర్వే పూర్తికావాల్సి ఉంది. దీనిపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.

**ఖమ్మం అర్బన్ – 6,899 కుటుంబాలకు సర్వే జరగాల్సి ఉంది**

ఖమ్మం అర్బన్ ప్రాంతంలో మొత్తం 1,00,316 కుటుంబాల్లో 93,417 కుటుంబాల వద్ద సర్వే పూర్తయింది. ఇంకా 6,899 కుటుంబాలను గుర్తించి, వారి వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వే బృందాలకు సహకరించకపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో నివాసితులు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో పూర్తి స్థాయిలో నమోదు కాకపోయింది.

**నెలకొండపల్లిలో 403 కుటుంబాలకు ఇంకా సర్వే జరగలేదు**

నెలకొండపల్లి మండలంలో మొత్తం 21,494 కుటుంబాల్లో ఇప్పటి వరకు 21,091 కుటుంబాల వద్ద సర్వే పూర్తయింది. అయితే, ఇంకా 403 కుటుంబాలను గుర్తించి, వారి నివాసాలకు వెళ్లి వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో అధికార యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది.

**సిబ్బంది పెంపు – సమర్థంగా సర్వే నిర్వహణ**

గతంలో జరిగిన సర్వేలో కొన్ని చోట్ల లోపాలు తలెత్తడంతో, ఈసారి మరింత సమర్థంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా, సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు అదనపు సిబ్బందిని రంగంలోకి దింపనున్నారు. వీరు సుమారు 7,302 కుటుంబాల వద్దకు వెళ్లి, వారి వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేయనున్నారు.

**100% సర్వే లక్ష్యంగా ముందుకు – ప్రభుత్వం గట్టి చర్యలు**

జిల్లా వ్యాప్తంగా 100% సర్వే పూర్తిచేయడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ప్రజలందరూ తప్పకుండా తమ వివరాలు అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సర్వే పూర్తికాకుంటే లబ్ధిదారుల గుర్తింపుపై ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ ఇంటివద్ద సర్వే బృందాలకు సహకరించి, ఖమ్మం జిల్లా మొత్తం పూర్తిస్థాయిలో సర్వే పూర్తి కావడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజలు సహకరించకపోతే చర్యలు**

ఈ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థంగా అమలవుతాయి. కనుక, ఇప్పటి వరకు వివరాలు అందించని కుటుంబాలు తప్పకుండా ఈ సారి సర్వేలో పాల్గొనాలని సూచించారు. అవసరమైనంత వరకు ఇంటి వద్ద లభ్యమయ్యేలా ఉండాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు. ఈ ప్రక్రియను తుంగలో తొక్కే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని యోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫిబ్రవరి 16 నుంచి జిల్లాలో మళ్లీ ప్రారంభమయ్యే ఈ సర్వేకు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని, ప్రభుత్వ పథకాల అమలులో అడ్డంకులు రాకుండా చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా 100% సర్వే లక్ష్యాన్ని చేరుకుంటుందా? అనేది ఫిబ్రవరి నెలాఖరు నాటికి తేలనుంది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం!

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చిన సర్వోత్తమ రెడ్డి



**వైరా, మహా:** ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని పార్టీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఓటు సాధించేందు కు సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరాలో బీజేపీ ముఖ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులకు ఒక్కటంటే ఒక్క ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల భవిష్యత్తు వెలుగొందేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని, బీజేపీనే ఉపాధ్యాయుల భవిష్యత్తుకు రక్షణ కవచమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, అనుబోతు వెంకటకృష్ణ, గోపాలకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీలత రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయం

## రఘురాం రెడ్డిని కలిసిన టెలీ కమ్యూనికేషన్స్ డీడీ

**ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేయనున్న 4జీ, 5జీ బీఎస్ఎన్ఎల్ టవర్ల గురించి వివరణ**

**ఖమ్మం, మహా:** ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంలలో బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ నెట్వర్క్ విస్తృత అభివృద్ధిని కాంక్షిస్తూ.. ఖమ్మం ఎంపీ, కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డిని టెలీ కమ్యూనికేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వై. శ్రీనివాసరావు గురువారం కలిశారు. హైదరాబాద్ లోని ఎంపీ నివాసానికి వెళ్లి.. మారుమూల ప్రాంతానికి కూడా 4జీ, 5జీ నెట్వర్క్ అందించేలా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న టవర్ల గురించి వివరించారు. ఖమ్మం జిల్లాలో పెనుబల్లి మండలం నీలాద్రి,



సత్తుపల్లి మండలం దాచారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలం పులిగుండాల, తిప్పాపురం (సీఆర్పీఎఫ్), వద్దిపేట, తిప్పాపురం1, గుండాల మండలం రుద్రపాక, ములకలపల్లి కిష్టారం ప్రాంతాల్లో కొత్తగా టవర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందేలా చూస్తామన్నారు. మారుమూల గ్రామాలకు సైతం విస్తృత సేవలు అందించేలా చేస్తున్న కృషికి.. తన తోడ్పాటు ఉంటుందని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు

**వైరా ఏసీపీ రహెమాన్**




**వైరా , మహా:** సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహెమాన్ గురువారం తెలిపారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సప్, ఫేస్బుక్ ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టలను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# మధిర పాలిటెక్నిక్‌లో కొత్త కోర్సులు అవసరం

**కంప్యూటర్ సైన్స్, ఎలెక్ట్రికల్ కోర్సుల మంజూరుకు విద్యార్థుల విజ్ఞప్తి**

**మధిర, మహా:** మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2008లో ప్రారంభమై, సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులను ప్రతి ఏడాది 60 మంది విద్యార్థులకు అందిస్తున్నది. 2020 వరకు ఈ కోర్సులకు పూర్తిస్థాయిలో అడ్మిషన్లు జరిగేవి. అయితే, తాజా పరిస్థితుల్లో టెక్నాలజీ మార్పుల కారణంగా విద్యార్థుల అభిరుచులు మారాయి. కంప్యూటర్ సైన్స్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులపై విద్యార్థులు ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. ఈ మార్పులతో కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వస్తోంది. పూర్తిస్థాయిలో బోధన సిబ్బంది ఉన్నా, ప్రస్తుత కోర్సులపై ఆసక్తి తగ్గటంతో, కళాశాల మనుగడకే ప్రశ్నార్థక స్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,



ఈ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం వీటిని మంజూరు చేస్తే, కళాశాలలో అడ్మిషన్లు పెరిగి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయి. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, ప్రాంతీయ సంచాలకుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ, తక్షణమే ఈ కోర్సులను మంజూరు చేయాలని విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని ఎంత త్వరగా పరిగణలోకి తీసుకుంటుందో వేచి చూడాలి.

# పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన

**పాల్వంచ, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని, శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో



శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి: మహమ్మద్ మౌలానా

**■ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు: దండి సురేష్..ఘనంగా గ్రామ శాఖ మహాసభలు**

**కూసుమంచి, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) గైగోళ్ళపల్లి గ్రామ శాఖ మహాసభ బుధవారం సాయంత్రం పార్టీ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ గుండె పంగు మల్లేష్ అధ్యక్షతన గైగోళ్ళపల్లి గ్రామంలోని (అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి ప్రాంగణం) లో జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మూలాన, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి గైగోళ్లపల్లి గ్రామం నుండి ఎంపీటీసీ, సర్పంచ్ ల స్థానాలకు పోటీ చేసేందుకు సమాయత్తం కావాలని, కలిసివచ్చే పార్టీలతో పోటీ చేసి గెలుపొందాలని, అమర్ జీవి వెంకటరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, పార్టీ మండల కార్యదర్శి భూక్య నరసింహ, సహాయ కారదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, సత్యం, అల్లి వెంకటేష్,



జిల్లా నాగరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, రైతు సంఘం నాయకులు రామ్ కోటి, జగన్, జిల్లా నాగరాజు, జిల్లా సైదులు, నరేష్ రెడ్డి, తేలు వెంకన్న, తురక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



## చెల్లెమ్మా టీ ఇవ్వు...!

**నేలకొండపల్లి, మహా:** చెల్లెమ్మా టీ ఇవ్వు.... త్వరగా పట్టుకురా... చాలా బాగా పెట్టావ్ రా టీ .... నీ వ్యాపారంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ టీ" షాప్ ను గురువారం మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడిని అతని భార్యను అభినందించారు. చెల్లెమ్మా టీ ఇవ్వు అంటూ టీ తాగుతూ కాసేపు వారితో సరదాగా ముచ్చటించారు.

## 18 ఎంపీటీసీలకు....

### 94 పోలింగ్ కేంద్రాల గుర్తింపు



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని 18 ఎంపీటీసీ లకు 94 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో గురువారం అఖిలపక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికలు ఎప్పుడొచ్చిన అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలం లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. మండలం లోని పోలింగ్ కేంద్రాల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో నేలకొండపల్లి " ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను స్థానిక ఉన్నత పాఠశాలలో రెండు, సింగారెడ్డిపాలెం పాఠశాలలో ఒక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం లోని పోలింగ్ కేంద్రాలు మొత్తం అదే స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో అమానుషం ..!

- చిన్నారి వీపుపై వాతలు!
- చదవటానికి వెళ్లిన పాపపై క్రూర హింస
- ఆగ్రహంతో గర్షణకు దిగిన కుటుంబ సభ్యులు!
- సెంటర్ టీచర్, ఆయాపై తక్షణ చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం డిమాండ్
- అంగన్వాడీ కేంద్రాల్లో భద్రత లేకుంటే తల్లిదండ్రులు ఎలా నమ్మాలి?
- రాష్ట్ర మంత్రికి కూతవేటు దూరంలోనే అమానుష ఘటన








**ఖమ్మం, మహా:** పిల్లల భద్రతకు, భవిష్యత్తు నిర్మాణానికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమైన ప్రదేశాలు కావాలి. కానీ, చదువుకోసం పంపిన చిన్నారులపై అమానుషంగా హింసించటం ఎంతవరకు సమంజసం? తల్లిదండ్రులు నమ్మి పంపిన బిడ్డలు, అక్కడే భయపడే పరిస్థితి ఉంటే, అంగన్వాడీ కేంద్రాల ఉద్దేశమే ఏమిటి? ఖమ్మం జిల్లా గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేస్తోంది. చదవటానికి వెళ్లిన చిన్నారి ఇరుగు కుషి పై, ఆయా ఖాసింబీ విచక్షణారహితంగా ప్రవర్తించడం సంచలనంగా మారింది. తన మనవరాలిని చదువు కోసం పంపితే, ఆ చిన్నారిని పచ్చిబరెకతో విచక్షణా రహితంగా కొట్టడమేమిటని తాత బండ్ల వెంకటనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న చిన్నారిని ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి రావడం మానవత్వంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది.

### చదవడానికి వెళ్లిన పాపకు విద్య బదులు వాతలు!

అంగన్వాడీ సెంటర్ విద్యాబోధన చేసేది? లేక పిల్లలపై హింసను ప్రదర్శించే స్థలంగా మారిందా? చదువుకోసం వెళ్లిన పసిపాపను ఇలా అమానుషంగా కొట్టే హక్కు ఎవరికుంది? పిల్లల సంరక్షణ, భద్రత ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలలో లేనట్టయితే, తల్లిదండ్రులు తమ పిల్లలను అక్కడ ఎలా పంపగలరు? ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించకపోతే, మరెన్నో చిన్నారులు ఇలాంటి హింసకు గురయ్యే అవకాశం ఉంది. గోపాలపురం అంగన్వాడీ సెంటర్‌లో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. సెంటర్ టీచర్, ఆయాపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే వీరిని విధుల నుంచి తొలగించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేని పక్షంలో అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళనకు సిద్ధమైన కుటుంబ సభ్యులు

చిన్నారి వేదన చూసి ఊరుకునే ప్రసక్తే లేదంటూ బాధిత కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే ఆయా, సెంటర్ టీచర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, పిల్లలను హింసించే వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యవహారాలు తల్లిదండ్రుల్లో భయాందోళన పెంచుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలనే ఆలోచన ఉంటే, భద్రత లేకుంటే తల్లిదండ్రులు ఏం చేయాలి? బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహంతో అంగన్వాడీ సెంటర్ ఎదుట నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధమవుతున్నారు.

### రాష్ట్ర మంత్రికి కూతవేటు దూరంలోనే అమానుష ఘటన – జిల్లా వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి?

తెలంగాణరాష్ట్రరెవెన్యూశాఖమంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలోనే పిల్లలు హింసకు గురవుతుంటే, జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం వెంటనే స్పందించి, అంగన్వాడీ కేంద్రాల్లో నిఘా పెంచాలి. పిల్లల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పట్ల అమలవుతున్న హింసను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి!

ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని, పిల్లలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. పిల్లలు హింసకు గురవుతున్నా ప్రభుత్వం మౌనం పాటిస్తుందా? బాధ్యులను శిక్షించే దిశగా చర్యలు తీసుకుంటుందా? ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, బాధిత చిన్నారికి న్యాయం చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి!

## మంత్రి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక మండలం లో పలు కుటుంబాలను పరామర్శ



**నేలకొండపల్లి, మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లో విస్తృత పర్యటన చేశారు. రాజేశ్వరపురం గ్రామం లో పలు పార్టీలకు చెందిన నాయకులు గురువారం మంత్రి సమక్షంలో సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, దండా సత్యనారాయణ, చిట్యాల రమేష్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి మంత్రి సాదరంగా అహ్వానించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ షాపు ను ప్రారంభించారు. నేలకొండపల్లి, బైరవునిపల్లి లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. చెన్నారం లో సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు కుమారుడు వివాహం ఇటీవల కాగా..నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, వజ్జా రమ్య, భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొందయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, చెరువు స్వర్ణ, జెర్రిపోతుల అంజిని, వడ్డె జగన్, గుండా బ్రహ్మం, భూక్య సీతా నాయక్ ,బోయిన వేణు, మోర మల్లయ్య, కొమ్మినేని విజయ్బాబు, కడియాల నరేష్, సూరేపల్లి రామారావు, ఇస్లావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- సేవ చేసే భావన ఉంటే జిల్లాలో ఉండండి
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వేటు తప్పదు
- చెత్త పేరుకు పోతుంటే కనిపించడం లేదా.?
- వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
- త్రాగునీటి సరఫరా సజావుగా సాగాలి
- 15 రోజుల్లో షాపింగ్ మాల్స్ కు రాంపులు ఏర్పాటు చేయించాలి
- అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీరియస్








**ఖమ్మం, మహా:** జిల్లా అధికార తీరుపై కలెక్టర్ ముజామిల్ ఖాన్ సీరియస్ అయ్యారు. ప్రజలకు సేవ చేయాలని భావన ఉంటే జిల్లాలో పనిచేయా లని... అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహ రిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ* ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చెత్త పేరుకుపోతున్న 1248 ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ఎన్ని శుభ్రం చేశామో వాస్తవిక వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేటు స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మరొకసారి అక్కడ చెత్త పేరుకొని పోకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్థల ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ముందుగా బేసిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డంప్ యార్డ్ వద్ద సిమెంట్ రోడ్లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 15 రోజులలో డివిజన్ల వారీగా ప్రణాళికలు సమర్పించాలని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో మార్కెట్, జ్యూస్ షాపులు, హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వ్యాపారుల నుంచి రెగ్యులర్ గా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ చెత్త సేకరణ సమయాలలో మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ముందుగా 10 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కమర్షియల్ చెత్త సేకరణలో అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని, పారిశుధ్య నిర్వహణలో కార్పొరేషన్ కు సహకరించని వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసేందుకు సైతం వెనుకాడవద్దని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి లీకేజీ లను అరికట్టాలని, పైప్ లైన్ లో అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్ లలో వ్యాధుల నియంత్రణకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకుని అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్, వాణిజ్య షాపుల ఆక్రమణలను తొలగించాలని, ఫుట్ పాత్ ఆక్రమణలపై నోటిసులు జారీ చేసి షిఫ్ట్ చేయించాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలలో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను 15 రోజులలో ఏర్పాటు చేసే విధంగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ర్యాంపుల నిర్మాణంలో రోడ్ల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు ఇష్టారీతిన రోడ్లపై ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు అవుతున్నాయని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ప్రింట్ చేసిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలకు, వ్యాపారులకు భారీగా జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. జూబ్లీ, నెహ్రూనగర్, ఎన్.ఎస్.పి. కెనాల్, స్టేడియం, కోర్టు, గుంటుపల్లి సత్రం వద్ద షాప్స్ బయటికి రావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికం అవుతుందని, ట్రాఫిక్ పోలీస్, మున్సిపాలిటీ సమన్వయంతో రోడ్ల పైకి వచ్చిన షాప్స్ తొలగింపుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. వారం రోజుల పాటు అక్కడి వ్యాపారులకు సర్ది చెప్పి సామరస్యంగా పని జరిగేలా చూడాలని, వారం తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు కట్టింగ్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని, అనుమతి లేకుండా రోడ్డు కటింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు నాణ్యత లేకుండా ఉన్నాయని, కొత్త రోడ్లు కూడా త్వరగా పాడవుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మించే రోడ్ల నాణ్యత పరీక్షించే వరకు బిల్లుల చెల్లింపు చేయవద్దని అన్నారు. నగరంలో జరుగుతున్న నిర్మాణాల సామాగ్రి, ఇటుకలు, ఇసుక, సిమెంట్ రోడ్ల పై వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, ఎవరైనా వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, భారీగా జరిమానాలు విధించాలని, ఈ జరిమానా వార్తలను పత్రికలలో ప్రచురించాలని, అనుమతులు జారీ చేసే సమయంలోనే దరఖాస్తుదారులకు ఈ అంశాలను తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోడ్డు మీడియన్ దగ్గర మట్టి కుప్పలు తొలగించాలని, నగరంలో స్ట్రీట్ లైట్స్ పని తీరు మానిటర్ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలని, నగరంలో పారదర్శకంగా సమర్థవంతమైన పాలన అందించాలని, రూల్స్ ను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తే వేటు తప్పదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తనకు పని కంటే ఎవరు ముఖ్యం కాదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా *స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక, కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ల వారీగా ఖాళీ స్థలాల జాబితా తయారు చేసి చెత్త వేయకుండా ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ ఏర్పాటు పూర్తి కావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, ఎస్.ఈ. వి. రంజిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్రిష్ణాలాల్, ఏ.సి.పి. వసుంధర, ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, ఇన్చార్జి డిసిపి రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. రవి, మెప్మా పి.డి. మహేందర్, టి.ఎం.సి. సుజాత, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, తదితరులు, పాల్గొన్నారు.



## మా భూములను కాపాడండి సారూ...

- కాలుష్య నియంత్రణ మండలి అధికారుల కు ఫిర్యాదు
- ఐరన్ ఫ్యాక్టరీ వలన తీవ్రంగా నష్టపోతున్నామని వేడుకోలు

**నేలకొండపల్లి, మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో ఐరన్ ఫ్యాక్టరీ వలన వ్యవసాయ సాగుకు భూములు పనికి రాకుండా పోతున్నాయని రైతులు వాపోయారు. గ్రామానికి చెందిన బాధిత రైతులు గురువారం హైద్రాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి ఫ్యాక్టరీ పై ఫిర్యాదు చేశారు. ఫ్యాక్టరీ వలన రైతులు పడుతున్న బాధలను అధికారులకు వివరించారు. విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బాధిత రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడారు...ఫ్యాక్టరీ వలన పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు వ్యవసాయం సాగు చేయకుండా భూములు వదిలేసే పరిస్థితులు నెలకొల్పుతున్నారని అన్నారు. తమకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అధికారులను కలిసిన వారిలో బాధిత రైతులు అంజిబాబు, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కందాళ విస్తృత పర్యటన

**నేలకొండపల్లి, మహా:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం విస్తుత పర్యటన చేశారు. మండలం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా నూతన వధువరులను ఆశీర్వదించారు. కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.


# అంతా మా ఇష్టం

## ఇష్టమైతే కొను, లేకపోతే పో

- వినియోగదారుల హక్కుల్ని తాకట్టు పెట్టిన వ్యాపారులు
- బిల్లుల కోసం అడిగితే అవమానం
- ప్రభుత్వ ఆదాయానికి గండి, కళ్లెం వేయని అధికారులు

**అశ్వారావుపేట, మహా:** వినియోగదారుల హక్కులు... ఈ పదాలు వినడానికి బాగున్నా, అశ్వారావుపేటలో ఆ హక్కులు కేవలం మాటలకే పరిమితం అయ్యాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు వ్యాపారస్తులు బిల్లుల జారీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, కస్టమర్లను అవమానించే స్థాయికి దిగజారుతున్నారు. ఇష్టమైతే కొను, లేకపోతే పో అనే వారి ధోరణి ప్రజల ఆగ్రహానికి దారితీస్తోంది.

**దురుసు మాటలు, దుర్మార్గపు తీరులు:**
ఇటీవల చోటు చేసుకున్న ఒక సంఘటన అశ్వారావుపేట వ్యాపార వాతావరణానికి అద్దం పట్టింది. ఓ వినియోగదారుడు తన అవసరమైన వస్తువు కోసం స్థానికంగా ఉన్న ఒక షాపుకు వెళ్లాడు. తనకు సరిపోయే ధర చెల్లించి, బిల్లు ఇవ్వమని కోరాడు. బిల్లు ఇవ్వటానికి వ్యాపారస్తుడు నిరాకరించడమే కాకుండా, బిల్లు ఇవ్వాల్సిన కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ, ఇష్టమైతే తీసుకో, లేకపోతే వెళ్ళిపో అంటూ డబ్బులు టేబుల్ పై విసిరి దురుసుగా ప్రవర్తించి, బహిరంగంగా అవమానం చేశాడు.




**జీఎస్టీ చట్టాలకు గండిపడుతున్న పరిస్థితి:**
ప్రజల హక్కులను కించపరుస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన జీఎస్టీ చట్టాలను పట్టించుకోకపోవడం అశ్వారావుపేటలోని కొన్ని వ్యాపార వర్గాల్లో సాధారణంగా మారింది. బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం నిర్వహించడం వల్ల వినియోగదారుల హక్కులు హరించబడటమే కాకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజలు:**
వినియోగదారుల హక్కులకు సంబంధించి చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలు కేవలం పుస్తకాలకే పరిమితం అయ్యాయా? ఫిర్యాదు వచ్చినప్పుడే అధికారులు స్పందిస్తారా, లేక తాము స్వచ్ఛందంగా తనిఖీలు నిర్వహించరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలు అధికారుల బాధ్యతను కదిలించేంత తీవ్రంగా ఉన్నాయి.

**తక్షణం చర్యలు అవసరం:**
రోజుకి లక్షల్లో వ్యాపారం జరిగే అశ్వారావుపేట పట్టణంలో జీఎస్టీ బిల్లుల జారీని నిర్లక్ష్యం చేస్తూ, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. ప్రజలు ఆకస్మిక తనిఖీలను కోరుతూ సంబంధిత అధికారులను తక్షణ స్పందన కోసం కోరుతున్నారు. అవగాహన పెంపుతో వినియోగదారుల హక్కుల పరిరక్షణకై ముందడుగు వేయండి అనేది ప్రజల ప్రధాన విజ్ఞప్తి.

# నిరసించిన పల్లెలు..!

- పడకేసిన అభివృద్ధి
- నిధుల కొరతతో సంక్షోభంలో పంచాయతీలు
- నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు
- పల్లెల్లో మొదలవుతున్న మంచినీటి సమస్య
- జీతాల్లేక సిబ్బంది ఆందోళన
- ట్రాక్టర్ల కిస్తీలను చెల్లించలేని పరిస్థితి
- పల్లె ప్రజల తీవ్ర నిరసనలు

**ఖమ్మం, మహా:** గ్రామాల్లో అనుభవించే సమస్యలు ఎప్పుడూ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడతాయి. అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించిందని పల్లె ప్రజలు ఆగ్రహంతో కేకలు వేస్తున్నారు. నిధుల లేమితో గ్రామ పాలన పూర్తిగా నిలిచిపోయింది. పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రావడం లేదు. తాగునీటి సరఫరా నిలిచిపోయి, చెత్తకుప్పల మధ్య ప్రజలు జీవించాల్సిన దుస్థితి నెలకొంది. ఒకప్పుడు గ్రామీణ అభివృద్ధి కేంద్రబిందువుగా నిలిచిన పాలన ఇప్పుడు నిధుల కొరతతో చతికిలపడింది. కేంద్రం నుంచి వచ్చే నిధులు సరిపోక, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా విడుదల కాకపోవడంతో గ్రామ పాలన క్రమంగా సంక్షోభంలోకి వెళ్లిపోయింది. హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. ట్రాక్టర్ల కిస్తీలను చెల్లించలేక పంచాయతీలు వాటిని అమ్మివేయాలనే పరిస్థితికి వచ్చాయి. గ్రామాల్లో వీధిలైట్లు పనిచేయక చీకటి పట్టిపడేసింది. వాగ్దానాలు అందరే చేస్తారు. కానీ వాటిని అమలు చేయడం వల్లే పాలకుల నిజమైన ప్రతిభ తెలుస్తుంది. గ్రామాల్లో పాలన స్తంభించడం వల్ల ప్రజల జీవితాలు మరింత కష్టతరం అయ్యాయి. తాగునీటి సమస్యతో పాటు రోడ్ల మరమ్మతులు చేయించేందుకు నిధులే లేకపోవడం గ్రామ ప్రజలను మరింత కలవరపెట్టుతోంది. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నిరసనలు మరింత ఉధృతంగా మారే అవకాశముంది.

**అభివృద్ధికి నిధుల్లేవు – పనులు నిలిచిపోయాయి**
రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిస్థితి దయనీయంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు అభివృద్ధి పనులు సజావుగా సాగినా, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం, కేంద్రం నుంచి వచ్చే నిధులూ అంతంతమాత్రంగానే ఉండటంతో గ్రామాల పాలనకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

జిల్లాలో 589 గ్రామ పంచాయతీలకు 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.140 కోట్ల ప్రణాళికలు రూపొందించి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. దీంతో గ్రామాల్లో చేపట్టాల్సిన తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధిలైట్లు, పారిశుధ్య నిర్వహణ పూర్తిగా స్తంభించిపోయాయి.

**జీతాల్లేక సిబ్బంది కష్టాలు**
గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు చేసేవారికి నెలల తరబడి జీతాలు రావడం లేదు. రోజూ గ్రామాలను శుభ్రం చేయాల్సిన కార్మికులు, తాగునీటి సరఫరా కోసం పనిచేసే సిబ్బంది ఆర్థికంగా కష్టాల్లో మునిగిపోయారు. జీతాలు చెల్లించలేక పంచాయతీలు పని నిలిపివేయాలని భావిస్తున్నాయి.

**ట్రాక్టర్ల కిస్తీలకు నిధుల్లేవు**
జిల్లాలో 201920లో పంచాయతీలు స్వచ్ఛత కోసం ట్రాక్టర్లు కొనుగోలు చేశాయి. పెద్ద పంచాయతీలు నగదు చెల్లించగా, చిన్న పంచాయతీలు కిస్తీల రూపంలో ట్రాక్టర్లు తీసుకున్నాయి. కానీ ఇప్పుడు ఈఎంఐలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. నెలవారీ కనీస వాయిదా రూ.11,000 నుంచి రూ.15,000 వరకు ఉండటంతో చాలా గ్రామ పంచాయతీలు అప్పుల్లో కూరుకుపోయాయి. డీజిల్ ఖర్చు, మరమ్మతుల వ్యయం కూడా భరించలేక ట్రాక్టర్లను కదిలించలేని పరిస్థితి ఏర్పడింది.

**నీరుగారుతున్న హరితహారం లక్ష్యం**
తెలంగాణలో హరితహారం కార్యక్రమానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతియేటా 7080 లక్షల మొక్కలు నాటగా, కొత్త ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని 25 లక్షలకు తగ్గించింది. నర్సరీల నిర్వహణకు నిధులు లేకపోవడం, ఎండల తీవ్రత, భూగర్భజలాల కొరత కారణంగా మొక్కల సంరక్షణ పూర్తిగా దారుణంగా మారింది. రక్షణ లేక చాలా ప్రాంతాల్లో మొక్కలు ఎండిపోతున్నాయి.

**ప్రత్యేక అధికారుల పాలన – గ్రామాల్లో నిరసనలు**
జిల్లాలోని 589 గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీ కాలం 2024 జనవరిలో ముగిసింది. కొత్తగా ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులను నియమించారు. గత ఏడాది ఫిబ్రవరి 2 నుంచి గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి పంచాయతీలను నిర్వహిస్తున్నారు. అయితే, నిధుల్లేక ఆ అధికారులు కూడా కార్యచరణకు నోచుకోవడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసనలు పెరుగుతున్నాయి. తక్షణమే ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోతే గ్రామాల్లో ఆందోళనలు మిన్నంటడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కలెక్టర్..!



**ఖమ్మం, మహా:** మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం ను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ గురువారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం మంచికంటి నగర్, బొక్కల గడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
14-02-2025 | శుక్రవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం


# స్కూటీ గ్యారంటీ అమలుపై కాలేజ్ అమ్మాయిల పోస్ట్‌కార్డ్ ఉద్యమం

- విద్యార్థినుల ఆందోళన – హామీ నిలబెట్టాలని డిమాండ్
- ప్రభుత్వ హామీకి 13 నెలలు – స్పష్టత కోరుతున్న విద్యార్థినులు
- పోస్ట్‌కార్డ్ ఉద్యమం ద్వారా నిరసన – పెరుగుతున్న ఒత్తిడి



**ఖమ్మం, మహా:** ఖమ్మంలో విద్యార్థినులు పోస్ట్‌కార్డ్ ఉద్యమానికి తెరతీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 'స్కూటీ గ్యారంటీ' అమలు చేయకపోవడంతో విద్యార్థినులు ఉద్యమాన్ని ప్రారంభించారు. 18 ఏళ్లు పైబడిన యువతులకు ఉచిత స్కూటీలు అందజేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా అమలు చర్యలు లేకపోవడంతో కాలేజ్ విద్యార్థినులు పోస్ట్‌కార్డ్‌లు రాస్తూ నిరసన తెలుపుతున్నారు. ప్రముఖ పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యార్థినులు పోస్ట్‌కార్డులు పంపుతున్నారు. తమ డిమాండ్‌ను అధికారులకు తెలియజేయడం ద్వారా హామీని గుర్తు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, స్కూటీ గ్యారంటీపై వెంటనే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ హామీలు అమలు కాకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై యువత నమ్మకం కోల్పోతుందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ నిరసనకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హామీపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం శ్రేయస్కరం కాదని విద్యార్థినులు అభిప్రాయపడ్డారు. స్కూటీ గ్యారంటీ అమలుపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం ప్రకటించాలని విద్యార్థినులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యమం మరింత పెరిగే అవకాశముండటంతో ప్రభుత్వానికి ఒత్తిడి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఖమ్మంలో చిట్‌ఫండ్ భారీ మోసం

- నిక్షిప్తంగా పరారీలో నిర్వాహకులు.
- చెల్లింపులు నిలిపివేత – రోడ్డెక్కిన బాధితులు!
- కంపెనీ కార్యాలయానికి తాళం బాధితుల ఫిర్యాదుల వెల్లువ!
- అడ్రస్ గల్లంతు – ఫోన్ స్విచ్ ఆఫ్ – మోసం ఆలస్యంగా వెలుగులోకి!
- ప్రభుత్వం, పోలీసులు స్పందించలేదా? మోసగాళ్ల అరెస్టు ఎప్పుడూ?
- పేదల పొదుపును మింగేసిన యాజమాన్యం – న్యాయం ఎప్పుడు?



**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరంలో ఓ చిట్‌ఫండ్ పేరిట వందలాది మంది పొదుపు చేసిన సొమ్మును మింగేసి, నిర్వాహకులు పరారయ్యారు. ఇప్పటికే సైబర్ మోసాలు ప్రజలను వణికిస్తుంటే, ఇప్పుడు నమ్మిన వారే నిలువుగా ముంచేస్తున్నారు. చిట్టీల పేరుతో ప్రజలను నమ్మించి, నిధులు స్వీకరించి, చెల్లింపులు నిలిపివేసి, లక్షలాది రూపాయలతో నిక్షిప్తంగా మాయమయ్యారు. ఈ కుంభకోణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా, బాధితుల ఆవేదన ఇప్పుడు గగనచుంబిగా మారింది. వందలాది మంది తమ జీవిత పొదుపును నమ్మి పెట్టుకున్న సంస్థ, తమ డబ్బు తిరిగి ఇవ్వకుండానే తాళం వేసి పరారైంది. ఇప్పుడు బాధితులు తమ న్యాయం కోసం ప్రభుత్వం, పోలీసులను ఆశ్రయిస్తున్నారు. నివాసం కాలీ, యాజమాన్యం గల్లంతు, బాధితుల ఫిర్యాదుల వెల్లువ - మరి ఈ మోసగాళ్లను పట్టుకునేందుకు అధికారులు ఎంతవరకు సిద్ధంగా ఉన్నారు?

**చిట్‌ఫండ్ మోసం – పేదల కష్టార్జితాన్ని మింగేసిన మోసగాళ్లు!**

ఖమ్మం నగరంలో ఓ చిట్‌ఫండ్ పేరిట మరో భారీ కుంభకోణం వెలుగుచూసింది. వేలాది మంది అమాయకుల పొదుపు సొమ్మును మింగేసిన నిర్వాహకులు గల్లంతయ్యారు. సైబర్ మోసాలు ప్రజలను వణికిస్తుంటే, ఇప్పుడు నమ్మిన వారే నిలువుగా ముంచేస్తున్నారు. పేదలు, మధ్యతరగతి ఉద్యోగులు, చిన్న వ్యాపారులు చిట్టీల్లో పెట్టిన నిధులు తిరిగి రాక, రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. ప్రతీ నెల వాయిదాలు కట్టాలని ఒత్తిడులు చేస్తారు - కానీ చెల్లింపుల విషయం రాగానే నిర్వాహకులు గాలిలో కలిసిపోతారా?

**పరారీలో నిర్వాహకులు – కోట్లకు పైగా బకాయి!**

ఖమ్మం వీడియోస్ కాలనీ ప్రాంతంలో ఓ చిట్‌ఫండ్ సంస్థ కొన్నేళ్ళ కిందట ప్రారంభమైంది. మొదట్లో కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకుని, వాయిదాల ప్రకారం చెల్లింపులు చేస్తూ వచ్చింది. అందుకే వందలాది మంది తమ జీవిత పొదుపును ఈ సంస్థలో పెట్టారు. కానీ, గత రెండు నెలలుగా సంస్థ కార్యాలయానికి తాళం వేసి, నిర్వాహకులు పరారయ్యారు. తమ డబ్బును తీసుకునేందుకు వెళ్లిన బాధితులు కార్యాలయం ఖాళీగా ఉండడంతో షాక్‌కు గురయ్యారు. ఇప్పటికే 300 మంది బాధితులు జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించగా, పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఖమ్మం, సూర్యాపేట, వరంగల్ బాధితులు – మోసపోయిన వందలాది కుటుంబాలు!**

చిట్‌ఫండ్ మోసం కేవలం ఖమ్మంకే పరిమితం కాలేదు. సూర్యాపేట, వరంగల్ జిల్లాల పేదలు, చిన్నవ్యాపారులుకూడా మోసపోయారు.గతకొన్ని నెలలుగా డబ్బులు చెల్లించడానికి నిర్వాహకులు మౌనం పాటించడంతో, లబ్ధిదారుల్లో అనుమానం పెరిగింది. నిలదీయటానికి వెళ్లిన వారికి బదులుగా తాళం వేసి కనిపించకుండా పోయారు.

**ఫోన్ స్విచ్ ఆఫ్ – అడ్రస్ గల్లంతు – ప్రభుత్వం స్పందించలేదా?**

నిర్వాహకుల్లో ముఖ్యమైన వ్యక్తి ని సంప్రదించేందుకు బాధితులు తీవ్రంగా ప్రయత్నించినా, ఫోన్ స్విచ్ ఆఫ్. అతను పరారీలో ఉన్నాడా? లేక ముందే వ్యూహం వేసుకుని గల్లంతయ్యాడా? ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. పోలీసుల దర్యాప్తు నెమ్మదిగా సాగుతోంది. మోసగాళ్లను పట్టుకోవడంలో ఆలస్యం చేస్తే, బాధితులకు న్యాయం ఎప్పుడో వస్తుందో?

**ప్రభుత్వం, పోలీసులు వెంటనే స్పందించాలి!**

ప్రజల చెమట చిందించిన డబ్బు మాయం అవుతుంటే, ప్రభుత్వం చూస్తూ ఊరుకోలేదా? పోలీసులు ఇప్పటివరకు విచారణ ప్రారంభించారా? లేదా ఇదీ మిగిలిన కేసుల్లానే కాలగర్భంలో కలిసిపోతుందా? బాధితులు కోరుకునేది ఒక్కటే - తమ సొమ్మును తిరిగి ఇప్పించాలని. ప్రభుత్వం, పోలీసులు మోసగాళ్లను పట్టుకుని, నష్టపోయిన కుటుంబాలకు న్యాయం చేస్తారా? లేక మరో మోసం మరిచిపోయేలా వదిలేస్తారా? ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి - లేదంటే ప్రజా నమ్మకమే ప్రశ్నార్థకమవుతుంది!

**ఆరోగ్యం బాగాలేక హైదరాబాదులో ఉన్న చిట్ఫండ్ నిర్వాహకుడు**

**ఆరోగ్య సమస్య వల్ల హైదరాబాద్లో ఉన్నట్లు చిట్ఫండ్ నిర్వాహకుడు టెస్ట్ మెసేజ్ ద్వారా వివరణ అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు తర్వాత చెప్తానని ఆ మెసేజ్ లో సారాంశం. త్వరలో బాధితులందరికీ ఇవ్వాల్సిన పైకం మొత్తం చెల్లిస్తానని మెసేజ్లు పేర్కొన్నారు. కేవలం పదుల సంఖ్యలో కస్టమర్లకు మాత్రమే డబ్బులు చెల్లించాల్సి ఉందని, అనారోగ్యం వల్లనే ఆసుపత్రిలో ఉన్నాను అని వివరించారు. మీరు పరారీలో ఉన్నారా.? ఐపీ పెట్టారా ... కంపెనీ ఎత్తివేసారా....అనే ప్రశ్నకు మాత్రం సమాధానం ఇవ్వడం లేదు.**

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్,మహా:** మండల పరిధిలోని ఆల్లపాడు, నారాయణపురం మేజర్ పంట కాలువ పరిధిలోనీ మొక్కజొన్న పొలాలను ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరంకు నీరు అందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దిగువ స్థాయిలో గల రైతులు ఎవరైనా నీరు అందకపోతే ఆధర్యపడవద్దని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని చేశారు.నీరు అందని పక్షంలో అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టు భూములకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఆత్మ కమిటీ డైరెక్టర్ పాపారావు,రైతులు షేక్ దస్తగిరి,మరిది లింగయ్య,రాయల సురేందర్,ఈఓ రజిత పాల్గొన్నారు.



## బెంగళూరులో గ్రానైట్ ప్రదర్శన – పరిశ్రమ అభివృద్ధిపై అవగాహన

- గ్రానైట్ పాలిషింగ్ టెక్నాలజీపై అధ్యయనం..- ఖమ్మం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ నేతల భాగస్వామ్యం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం, మహా:** బెంగళూరులో జరుగుతున్న గ్రానైట్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో గ్రానైట్ పరిశ్రమలో ఉపయోగించే పాలిషింగ్ బిట్లను పరిశీలించి, వాటి ఆధునిక సాంకేతికతపై అధ్యయనం చేశారు. ప్రపంచవ్యాప్తంగా గ్రానైట్ వ్యాపార అభివృద్ధి, కొత్త మైనింగ్ విధానాలు, ప్రాసెసింగ్ టెక్నాలజీలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు. పాలిషింగ్ మిషన్లు, కటింగ్ ఎడ్జ్ టూల్స్, ఎగుమతికి అవసరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ నాయకులు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో గ్రానైట్ వ్యాపార అభివృద్ధికి సంబంధించి వారు పరిశ్రమలో జరుగుతున్న తాజా మార్పులను చర్చించారు. కొత్త టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి పెంచే అవకాశాలను పరిశీలించారు.




గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి పాలకులు మద్దతు ఇవ్వాలని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు అనుకూల విధానాలు రూపొందించాలనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తీకరించారు. రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎగ్జిబిషన్ సహాయపడుతుందని విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రదర్శనలో పాలిషింగ్ మెషినరీ తయారీదారులు, ఎగుమతిదారులు, పరిశ్రమ ప్రముఖులు పాల్గొనడం విశేషం. భారతీయ గ్రానైట్ అంతర్జాతీయ మార్కెట్లో అధిక ప్రాధాన్యత పొందుతుండటంతో, సాంకేతిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పరిశ్రమ వర్గాలు సూచించాయి.

## 17న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

- క్వింటా మిర్చికి రూ.25వేలు ప్రభుత్వం ప్రకటించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు

**కూసుమంచి, మహా:** ఈనెల 17న మిర్చి మార్కెట్ వద్ద రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత రావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 17న జరిగే మహాధర్నాలో రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టించి పంటను పండించిన రైతులకు శ్రమ ఫలితం దక్కకపోగా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, ఏ ప్రభుత్వాలు వచ్చిన మద్దతు ధర ప్రకటించకపోగా, పండించిన పంటకు అసలు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఈ పరిస్థితులలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రస్తుతం క్వింటా మిర్చికి రూ.25 వేలు ధర ప్రకటించాలని, మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని,ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, నెల్లూరి వెంగళరావు, ఉడుగు వెంకన్న, మూడు గన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల వాహనాలను అడ్డుకున్న అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు





**సత్తుపల్లి, మహా:** సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో ప్రాణాలు కోల్పోతున్నాం మమ్మల్ని రక్షించండి మహాప్రభు అని నాలుగు రోజులుగా నిరవధిక ధర్నా చేస్తున్న అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ వాసులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారుల వాహనాలు తమ సొంత స్థలాల్లో రాకపోకలు సరిపోద్దని జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ వాహనాన్ని నిర్బంధించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి భూములు ఇచ్చిన తమను లక్ష పెట్టకుండా శైలో కాలుష్యంతో చంపేస్తున్నారని, ఇంతకాలం సింగరేణి సంస్థకు సహకరించామని ఇకపై సింగరేణి ఆటలు చల్లబొవని హెచ్చరించారు. ఐదు రోజులుగా శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం శుక్రవారం నుండి ఉగ్రరూపం దాల్చిన ఉన్నట్లు తెలిపారు. ప్రాణత్యాగం చేసైనా తమ కాలనీలను కాలుష్యం బారి నుండి తప్పించాలని కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు.

## టీ ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు జయంతి



**మహా, భద్రాచలం:** టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో 146వ సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర్యం సిద్ధించడంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు స్వాతంత్ర ఫలాలు భారత పౌరులైన మనము అనుభవిస్తున్నామని , మహిళా హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వారిలో సరోజిని నాయుడు అగ్రగన్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శ్రీనివాస్, అంజిబాబు, హరీష్ పాషా తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులతో ఎం పి డి ఓ సమావేశం



**మహా, భద్రాచలం:** ఎం పి టీ సి, జెడ్ పి టీ సి సాధారణ ఎన్నికలు సందర్భంగా భద్రాచలం మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు 60 పోలింగ్ స్టేషన్ల యొక్క తుది జాబితా పబ్లికేషన్ గురించి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు కార్యదర్శులతో గురువారం ఎం పి డి ఓ సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. అభ్యన్తరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.

## యార్లగడ్డ వరమ్మకు నివాళులర్పించిన బీపీ నాయక్



**బోనకల్, మహా:** ఇటీవల ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో మరణించిన యార్లగడ్డ వరమ్మ కర్మ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ ఎమ్మార్వో అనిశెట్టి పున్నం చందర్,ఆర్ఐ లక్ష్మణులతో కలిసి వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు,అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం రూరల్,ఎసిపి తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేసిన ముత్తారం గ్రామానికి చెందిన ఎల్ లక్ష్మి కుటుంబసభ్యులు

## మాకుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

- ఆత్మహత్యను,హత్య అంటూ మాపై బురదజల్లే ఆరోపణలు చేయవద్దు
- మా కుటుంబంను గ్రామంలో,సమాజంలో బదనం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలను ప్రోత్సహిస్తున్న గ్రూపు,అడ్మిన్లపై,పోస్టులు పెడుతున్నా వారిపై చర్యలు తీసుకోవాలి

**ముదిగొండ, మహా :** మండలపరిధిలోని ముత్తారం గ్రామంలో ఇటీవల గొలముడి కేశవ్(22) అను యువకుడు,గత సంవత్సరం డిసెంబర్ 25న ఉరి పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.కానీ ఆత్మహత్యను,హత్య అంటూ,ఆ హత్య,మా కుటుంబ సభ్యులు చేశారంటూ,మాపై అసత్య ఆరోపణలు చేసుకుంటూ పత్రికలలో సోషల్ మీడియాలలో, మాకుటుంబ పరువును తీస్తూ, నాకూతురు మైనర్ బాలిక సమాజంలో గౌరవంగా బ్రతికే వీలులేకుండా అగౌరవంగా మాట్లాడుతూ గ్రామాల్లో తిరుగుతూ,మమ్మల్ని రెచ్చగొడుతూ, మాపేర్లను సంబోధిస్తూ అసభ్యకరంగా తిడుతున్నారు.అదేవిధంగా,మాగ్రామస్తులు కొందరు,మా గ్రామంలో,వేరే వాట్సాప్ గ్రూపులలో కొత్తగా కొందరిని యాడ్ చేయించి,మా మైనర్ బాలిక ప్రేమించిందంటూ,ప్రేమలేఖలో ప్రెస్ మీట్ ధర్నాకు సంబంధించిన పేపర్ కటింగ్ లు గ్రూపులకు పంపిస్తున్నారు.దీని కారణంగా మేము మాకుటుంబసభ్యులు గ్రామంలో సమాజంలో తిరిగే పరిస్థితి లేదు.ఈక్రమంలో,నాకూతురు, ఈఅవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తుంది.హత్యకు మాకు సంబంధం లేకపోయినా,నామైనర్ బాలిక భవిష్యత్తును ఇబ్బందిలకు గురిచేస్తూ,మాకుటుంబ గౌరవాన్ని పత్రికలు,సోషల్ మీడియా ద్వారా,మా గ్రామ గ్రూపులలో కొత్తగా కుటుంబసభ్యుల్ని చేర్పించి వైరల్ చేస్తూ కొందరు వ్యక్తులు,అతి ఉత్సాహంగా ప్రవర్తిస్తున్నారు.అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని,మాకు,మాకుటుంబానికి న్యాయం చేయగలరని లంజపల్లి లక్ష్మి భర్త ఉపేందర్ తో పాటు,కుటుంబసభ్యులు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ రాఘవేంద్ర నగర్ ఉన్న ఏసీపి కార్యాలయంలో బి తిరుపతిరెడ్డికి గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ముత్తారం గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వివరణ**

మండలపరిధిలో ముత్తారం గ్రామానికి చెందిన మృతుడి గొలముడి కేశవ్ మృతిపై,కేసు విషయమై విచారణ,దర్యాప్తు కొనసాగుతుంది. త్వరలోనే,ఈకేసు విషయంపై పూర్తి వివరాలు వెల్లడిస్తాం.అసత్య ఆరోపణలు,తప్పును ప్రోత్సహిస్తున్న వారిపై,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎసిపి తిరుపతిరెడ్డి చెప్పారని లక్ష్మి కుటుంబసభ్యులు తెలిపారు.

## బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మహా:** ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ వారు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు 2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేయుటకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్ షాప్ వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఫిబ్రవరి 17 మధ్యాహ్నం 2.00 గంటల లోపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నందు సీల్డ్ కొటేషన్ లు సమర్పించి, ఫిబ్రవరి 19న సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలు ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలందిస్తాం

- అందుబాటులో డయాలసిస్ సేవలు..జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**చర్ల, మహా:** ఏజెన్సీ గ్రామాల ప్రజలకు వైద్య సేవలను మెరుగుపరుస్తున్నామని...అందులో భాగంగా చర్ల ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సేవలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంత డయాలసిస్ బాధితులు భద్రాచలం వెళ్ళవలసిన అవసరం లేకుండా అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. గురువారం చర్ల ప్రభుత్వ వైద్యశాల పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ వైద్యం కోసం వచ్చేవారికి అన్ని వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే ఆస్పత్రి అవరలో ఉన్న పోస్ట్ మార్టం గదిని పరిశీలించారు. ఆస్పత్రిలో గ్రీనరీ కోసం ఆస్పత్రి ఆవరణలో మునగ చెట్లను పెంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇకనుండి చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## వనం నుండి జనంలోకి

- భక్తులకు దర్శనమిస్తున్న సమ్మక్క-సారక్
- భక్తజనసందోహంతో పోటెత్తిన ఎదిర గుట్టలు





**చర్ల, మహా:** రెండేళ్లకొకసారి జరిగే శ్రీ సమ్మక్క,సారక్కల జాతర మండలంలోని ఎదిర గుట్టల వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతోంది. మినీ మేడారంగా పిలవబడే ఎదిర గుట్టల వద్ద గత మూడు రోజులుగా జాతర కొనసాగుతోంది.వనంలో వనదేవతలు జనంలోకి వచ్చి భక్తులచే పూజలందుకుంటున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ములుగు జిల్లా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి అనేకమంది భక్తులు వనదేవతలు ఆశీస్సులు పొందుతున్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి కష్టాలు - నిర్లక్ష్యంగా అధికారులు

## తక్షణమే అధికారులు గ్రామాల్లో త్రాగునీటి పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్..!



**మధిర, మహా:** మధిర మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు త్రాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైను ద్వారా మండల పరిధిలోని ఇల్లిందలపాడు, దెందుకూరు, ఖమ్మంపాడు, చిలుకూరు, తోర్లపాడు, తొండల గోపవరం, మడుపల్లి, అల్లి నాగారం, బయ్యారం, రాయపట్నం, దేశినేనిపాలెం, మహాదేవపురం, ఇల్లూరు గ్రామాలకు మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా రావాల్సిన త్రాగునీరు సరఫరా ఆగిపోవడంతో ఆయా గ్రామ ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని కనీసం మండల స్థాయి అధికారులైన గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించలేదని వాపోతున్నారు. అదేమని అధికారులను అడిగితే రైల్వే మూడవ లైన్ పనుల్లో భాగంగా మధిర లడక బజార్ అండర్ డ్రైనేజ్ ప్రాంతంలో పైపులు పగిలి మరమ్మత్తుల నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎంతకాలం మరమ్మత్తులు ఇలానే కొనసాగుతాయి ఇప్పటికే సుమారుగా 10 రోజులు కావస్తున్న ఇంకా మరమ్మత్తులు పూర్తి కాలేదని అధికారులు చెప్పడంతో మండలంలోని గ్రామాలకు త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు పలు గ్రామాల తాగునీరు సమస్యను పరిష్కరించాలని మీడియా ద్వారా తెలియజేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మండల పరిధిలోని గ్రామ ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ పైపులకు మరమ్మతులను వెంటనే నిర్వహించాలని అదేవిధంగా తాత్కాలికంగా గ్రామాల్లోని టాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించే ప్రయత్నాలను మండల అధికారులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు . .

### ఇఓఆర్డి వివరణ

స్థానిక వనరుల నుండి పలు గ్రామాలకు త్రాగునీటిని అందిస్తున్నాం.. ఇంకా ఏమైనా లోపాలు ఉంటే ప్రజలకు త్రాగునీటిని అందించడానికి కృషి చేస్తాం.. వేసవి కాలం దృశ్య ముందస్తు చర్యల్లో భాగంగా త్రాగునీటి ఎద్దడి కోసం ప్రణాళికనును సిద్ధం చేస్తున్నాం.. స్థానికంగా ఉన్న బోర్లను, మోటార్స్ రిపేర్లకు ప్రాణాలకు సిద్ధం.. గత పది రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ల మరమ్మతల వలన పలు గ్రామాలకు త్రాగునీరు అందకపోవడంతో ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో త్రాగునీటి స్థానికంగా ఉన్న వనరుల ద్వారా అందించాం ఇంకా మిగిలి ఉన్న గ్రామాలకు కూడా అందిస్తాం..




# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం
# ప్రతి బీజేపీ కార్యకర్త కష్టపడి పనిచేయాలి

సుదీర్ రెడ్డి,గల్లా సత్యనారాయణ

**బోనకల్, మహా:** బీజేపీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన,మండల మధిర టౌన్ అధ్యక్షులను శివరాజ్ సుమంత్,బోనకల్ అధ్యక్షురాలు తాళ్లూరి మౌనికలను నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం మధిర బీజేపీ కార్యాలయం లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలలో బీజేపీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్, సుదీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు.ఈ నెల 27 నా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలల్లో బీజేపీ నుండి పోటీచేస్తున్న పులి సరోత్తమారెడ్డిని గెలిపించటం కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలసి పనిచేయాలని, ప్రతి స్కూల్ లో టీచర్స్ ను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు ను అభ్యరిదించాలని కార్యకర్తలకు సూచించటం జరిగింది,ఈ కార్యక్రమం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,మధిర అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి, పెరుమాళ్ళపల్లి విజయ రాజు,పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, రామిశెట్టి నాగేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి, మర్శకట్ల స్వర్ణకార్,కుంచం కృష్ణారావు,నూతక్కి నరసింహారావు,బడిశా అర్జునరావు,తాళ్లూరి సురేష్, జంపాల రవి, దేవరకొండ కోటేశ్వరరావు,కొండా గోపి, అల్లిక శ్రీకాంత్,పగడాల నాగేంద్రబాబు, సాయి, బాను ఉన్నారు.

# జర్నలిస్టు కుమార్తె వివాహానికి
# హాజరైన ప్రముఖులు

## వధువరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే, సీపీఎం నేతలు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల మన తెలంగాణ జర్నలిస్టు కొత్తూరి శ్రీనివాసరావు కుమార్తె లావణ్య లహరి వివాహ వేడుక ఖమ్మంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వధువరులకు మంత్రి పొంగులేటి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి, కే నరేంద్ర, రేగళ్ల మంగయ్య, సొసైటీ డైరెక్టర్ కొత్తూరు రామారావు, కాటేపల్లి నవీన్, టీఎస్‌యుటిఎఫ్ నాయకులు వీరబాబు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ రాంమ్మూర్తి,నాగండ్ల జగన్, ఎండీ.యాకూబ్‌అలీ, బోల్ల రమేష్, గుగుగులోత్ మంగ్యా, తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు
## చేతన పౌండేషన్ వీల్ చైర్స్ వితరణ




**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం వివిధ పాఠశాలల చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండషన్ వీల్ చైర్స్ అందజేసింది. గురువారం ఖమ్మం లో జరిగిన కార్యక్రమంలో గాంధీనగర్, గేట్ కారేపల్లి, మాదారం, కోమాట్లగూడెం, సంద్రాలగూడెం గ్రామాలకు చెందిన షేక్ జైన, కొర్ర అమ్ము, యాదళ్లపల్లి సాన్వి, జగటి స్రవంతి, మూతి ప్రవళిక లకు చేతన ఫౌండేషన్ ఫౌండర్ రవి వెనిగల్ల, టాస్కఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా అందచేశారు. పేదలకు, దివ్యాంగులకు ఛేతన పౌండేషన్ చేస్తున్న సేవలను ఎస్సై పుష్పాల రామారావు అభినందించారు. బాధితుల గురించి తెల్పటమే తక్షణమే స్పందించి వీల్ చైర్స్ అందజేయటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమములో వెంకటలక్ష్మి, చేతన ఫౌండేషన్ సభ్యులు నవీన్, రషీద్, ముత్తినేని సురేష్ పాల్గొన్నారు.

# కారు బోల్తా పడి యువకుడు మృతి



**కారేపల్లి, మహా:** ఖమ్మం నుంచి ఇల్లందు కు వెళ్తున్న కారుకు శాంతినగర్ సీతారాంపురం మార్గమధ్యలో రోడ్డుపైకి కుక్కలు అడ్డువచ్చాయి. కుక్కలను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా కొట్టి యువకుడు మృతి చెందిన ఘటన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఇల్లందుకు చెందిన డేరంగుల సాయి (30) మరో ఇద్దరు కలిసి కారులో ఇల్లందు వస్తున్నారు. ఈ కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకవెళ్ళి బోల్తా పడిరది. ఈ ఘటనలో డేరంగుల సాయి తీవ్రగాయలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి. చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో సాయి మఅతి చెందాడు. మఅతుడు ఇల్లందు మండల బీఆర్ఎస్ నాయకులు డేరంగుల పోశం కుమారుడు. మృతునికి భార్య కావ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్కునిర్మాణంపై పట్టింపేది



**మహా:** మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పార్కు అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. కోట్లాది రూపాయల నిధులున్నా అధికారులు, పాలకుల పట్టింపులేని తనంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా మారింది. సువిశాలమైన 47 ఎకరాల రాముని చెరువు స్థలంలో పార్కు ఏర్పాటు చేసేందుకు 2022లో టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయి. పనుల చేజిక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ కొంతమేర పనులు చేపట్టి.. ఆపై బిల్లులు రావడం లేదన్న కారణంతో నిలిపివేశాడు.